మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
శుక్రవారం 18 అక్టోబరు 2024 పేజీలు 8

సమాజ విలువలు, సంస్కృతి, ధైర్యాన్ని ఇచ్చేందుకు

# గ్రంథాలయాలు పట్టుగొమ్మలు

- జిల్లాలోని ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండుగ వాతావరణంలో ప్రారంభిస్తాం
- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- వనపర్తి నల్లచెరువులో 70 వేల చేప పిల్లల విడుదల





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** సమాజంలో నైతిక విలువలు, సంస్కృతితో పాటు ధైర్య సాహసాలకు గ్రంథాలయాలు ఎంతో తోడ్పడతాయని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కృష్ణారావు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన లంకల గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఫంక్షన్ హాల్లో నిర్వహించగా మంత్రి జూపల్లి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను గ్రాడ్యూట్ పూర్తి చేయడానికి హైదరాబాద్ అఫ్జల్ గంజ్‌లోని స్టేట్ లైబ్రరీ ప్రధాన కారణమని, తాను అందులో చదువుకొని డిగ్రీ పాస్ అయినట్లు జ్ఞాపకం చేసుకున్నారు. విద్యార్థులకు నాణ్యత, విలువలతో కూడిన విద్యాభ్యాసం లేనందున విద్యార్థులు చిన్నచిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడని, విద్యార్థులు పెడదారి పట్టకుండా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు బాగా ఆడాలని సూచించారు. విద్యతో పాటు ఆటలు ఆడటం వల్ల నైపుణ్యం, ధైర్య సాహసాలు వస్తాయని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండగ వాతావరణంలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నిధులు తాను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రంథాలయంలో తెలుగు, ఆంగ్ల పత్రికలు ఉండాలని వాటితో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయాల్లో ఉంచాలని సూచించారు. గత ప్రభుత్వం దాదాపు 8 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని వాటికి ప్రతి నెల వడ్డీ చెల్లించేందుకు రూ. 5 వేల కోట్లు అవసరం అవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగులేనప్పటికిని ఇచ్చిన హామీలను నెరవర్చుకుంటూ వెళుతున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ చదువుల పర్తి గా పేరుగాంచిన వనపర్తి జిల్లాలో విద్యార్థులను ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి గ్రంథాలయాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఒకకోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రంథాలయంలో అవసరమైన మౌలిక వసతులు



మిగతా 2లో

పదవులు కాదు ముఖ్యం

# ఈ ప్రాంత అభివృద్ధే నా లక్ష్యం

- 189 కోట్లతో బీటీ రోడ్లు, 15 కోట్లతో సిసి, డ్రైనేజీ నిధుల మంజూరు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
- రైతులు ఎవరు అధైర్య పడొద్దు ఈ నెలాఖరులోగా రుణమాఫీ చేసి తీరుతాం
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పదవులు కాదు ముఖ్యం ఈ ప్రాంత అభివృద్ధి నా లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో 2014లో రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు, బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు నియోజవర్గానికి 130 కోట్లతో దాదాపు 50 బీటి రోడ్లు తేవడం జరిగిందన్నారు, 200 కోట్ల నిధులతో డబల్ లైన్ రోడ్లు తెచ్చినట్లు పేర్కొన్నారు, ఎమ్మెల్సీ ఎన్నికైన నాటి నుండి ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నానని పేర్కొన్నారు, 2018 ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని, నాలుగు నరా ఏండ్లలో ఓన్లీ కాగితాల ప్రోసిడింగ్లకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు, ఈ ప్రాంతం అభివృద్ధికి వెనుకబడడానికి కారణం జైపాల్ యాదవ్ అని మండిపడ్డారు, 9 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో గత సీఎం కేసీఆర్ ఆరున్నర లక్షల కోట్లు అప్పుల కుప్పలు చేశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నారని గుర్తు చేశారు, హామీలకే పరిమితమైన గత సర్కార్, తొమ్మిది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ప్రజలకు బాసటగా నిలుస్తుందన్నారు, నియోజవర్గంలో 35 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు, డి82 ద్వారా నాగిళ్ల వరకు అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేసి రైతాంగానికి నీరు అందిస్తున్నామన్నారు భూ నష్టపరిహారం రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి 18 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు, గత ప్రభుత్వం 27వేల 5వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి

మిగతా 2లో

శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల

# ఏర్పాట్లను వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే, జి మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, విజయేంద్ర బోయి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్ :** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను వేగవంతం చేయాలని దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అక్టోబర్ 31 నుండి నవంబర్ 18 వరకు నిర్వహించనున్న శ్రీ కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూదన్ రెడ్డి అధికారులను కోరారు. అక్టోబర్ 31నుండి నవంబర్ 18 వరకు నిర్వహించనున్న కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం ఎమ్మెల్యే చిన్నచింతకుంట మండలం, అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయ ఆవరణలో అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆద్వర్యంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల రోజున పెద్ద సంఖ్యలో సుమారుగా 3 లక్షల మంది వచ్చే అవకాశం ఉందని అందుకు అధికారులు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని వివిధ రూట్ లనుండి భక్తులు రానున్నందున అర్.టి.సి. సరిపడా బస్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్లు అర్ అండ్ బి,పంచాయతీ రాజ్ రిపేర్ లు చేయాలని అన్నారు ముఖ్యంగా పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని అన్నారు.

మిగతా 2లో

రైతులు వరి ధాన్యం కొనుగోలు

# కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపర్చుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వపరంగా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలనలో రైతులందరికీ న్యాయం చేయాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతు భరోసా రెండు విడతల డబ్బులు దీపావళి నాటికి రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. సాంకేతిక కారణాల తో రుణమాఫీ కానీ రైతులు అధైర్య పడొద్దని వారందరి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు తీసుకొని ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. దీపావళి వరకు వారందరి రుణమాఫీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కుడుముల సురేందర్ రెడ్డి వైస్ చైర్మన్ బాలస్వామి పాండురంగారెడ్డి రమేష్ గౌడ్ క్యామ మల్లయ్య శంకర్ యాదవ్ పరశు రాములు ఆంజనేయులు గడ్డం చిన్నయ్య సింగిల్ విండో సీఈఓ విష్ణుమూర్తి డైరెక్టర్లు రైతులుపాల్గొన్నారు.

## గ్రంధాలయాలు పట్టుగొమ్మలు

(మొదటిపేజీ తరువాయి)

కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గంధాలయాన్ని బాగా అభివృద్ధి చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత కొత్తగా ఎంపికైన గ్రంధాలయ చైర్మన్ పై ఉందని తెలిపారు. గ్రంధాలయంతో పాటు వనపర్తి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాల్సిందిగా మంత్రిని కోరారు. జిల్లాకు ట్యాంక్ బండ్ గా ఉన్న నల్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచేందుకు సహకరించాలని జిల్లా ప్రజలు సాయంత్రం పూట ఆహ్లాదం కొరకు ఒక బొట్ మంజూరు చేయమని మంత్రిని కోరగా వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా గ్రంధాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన లంకల గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ మనిషి మనో విజ్ఞానానికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో గ్రంథాలయాల అభివృద్ధికిసురవరం ప్రతాపరెడ్డి కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులు పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడు రియాజ్ లంకల గోవర్ధన్ సాగర్ చేత వనపర్తి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు జిల్లా మత్స్య శాఖ ద్వారా నల్ల చెరువులో చేప పిల్లల విడుదల గురువారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్ల చెరువులో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి 70 వేల చేప పిల్లలను వదిలారు. జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లు బాగా ఉన్నాయని, వర్షాలు బాగా కురువడంతో నీటి లభ్యత సైతం పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చేపల పెంపకం పెంచి ఉపాధి కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయాల అధ్యక్షుడు రియాజ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, గ్రంధాలయ కార్యదర్శి మనోజ్, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు హాజరుకాని ప్రభుత్వ అధికారులు




**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని గురువారం నాడు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సమయం ఉదయం 10:45. నిమిషాలు అవుతున్నా కూడా ప్రభుత్వ అధికారులు విధులకు హాజరు కాలేదు. దాదాపుగా తహసిల్దార్ కార్యాలయంలో 15.. మెంబర్స్ ఉద్యోగస్తులు హాజరు కావాల్సింది ఉండగా కేవలం ఏడు మ0దే ఉద్యోగస్తులు హాజరయ్యారు..తహసిల్దారుని వివరణ కోరగా. టైం ప్రకారం మేము ముందే వచ్చాం లక్షింపల్లి ప్రోగ్రాం కు వెళ్లామని తెలియజేశారు. మిగతా వాళ్ళు కార్యాలయంలో కూడా సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకుంటామని సమయపాలన పాటించకుండా ఎవరి నిర్లక్ష్యం చేసిన లేటుగా వచ్చిన. చర్యలు చేపడతామని వారు అన్నారు.

## సిలింగ్ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**వెల్దండ. మేజర్ న్యూస్ :** దళితుల శిలింగ్ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన మహబూబ్ అలీ, కోప్పు వెంకటయ్య , రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. కోట్ర గ్రామా నికి చెందిన ఒక వ్యక్తి. గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 553/ 4 లో గల దళితుల సీలింగ్ భూములను అక్రమంగా పట్టాగా మార్పు చేసి తన కుటుంబ సభ్యుల పేరిట రిజిస్ట్రేషన్ చేసుకొని మళ్లీ ఇతరులకు విక్రయిస్తున్నాడని ఆరోపించారు. సీలింగ్ భూములను పట్టాగా మార్పు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని , అలాగే అతడు అతని కుటుంబ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరారు. స్లాట్ బుక్ చేసి సీలింగ్ భూమిని పట్టాగా మారుస్తూ మరొకరికి విక్రయిస్తున్నా వారిని పై చర్యలు తీసుకోవాలని కోరారు. సీలింగ్ పట్టా భూములను మరోసారి రిజిస్ట్రేషన్ చేయకుండా చూడాలని వారు కోరారు.

## మండల వ్యవసాయ అధికారిణిగా రేష్మారెడ్డి



**కోస్గి మేజర్ న్యూస్:** గుండుమాల్ మండల వ్యవసాయ అధికారిగా రేష్మా రెడ్డి గురువారం మండల రైతు వేదిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం మండల పరిధిలోని ఏఈవోలు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏవో రేష్మా రెడ్డిని శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కోస్గి ఏవో రామకృష్ణ, ఏ ఈ ఓ లు హర్షవర్ధన్, తిరుపతి, నరేందర్, అజయ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలని ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళా శక్తి ఉద్దేశం : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురబి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళా శక్తి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో బ్యాంకర్లు, మెప్మా అధికారులతో మహిళా శక్తి పథకం యూనిట్ల లక్ష్యం, బ్యాంక్ లింకేజీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమంలోని 13 రకాల యూనిట్ల గ్రౌండింగ్ 100శాతం పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి పథకం లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా గ్రూప్ యూనిట్లు అదేవిధంగా వ్యక్తిగత యూనిట్లు సంబంధిత బ్యాంకు వారి సహకారంతో మంజూరు చేయించి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ పథకానికి శ్రీకారం చుట్టారని, బ్యాంకర్లు జాప్యం చేయకుండా విరివిగా రుణాలు అందించాలని సూచించారు. సమావేశంలో జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ బాలరాజు, వనపర్తి మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, టీఎంసీ లు, ఆర్పీ లు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల గ్రూపు రుణాలు చెల్లించాలి : డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ఎండి. అబ్దుల్ నబీ.



**అమరచింత, మేజర్ న్యూస్:** ఆత్మకూరులోని డిసిసిబి లో చేనేత కార్మికులు తీసుకున్న గ్రూపు రుణాలను సక్రమంగా చెల్లించుటకు కార్మికులందరూ బ్యాంకు అధికారులకు సహకరించాలని కోరారు. గురువారం అమరచింత మున్సిపాలిటీలోని చేనేత కార్మికుల ఇండ్ల దగ్గరికి వెళ్లి కార్మికులు తీసుకున్న రుణాలను రికవరీ చేయుటకు కార్మికులకు అవగాహన కల్పిస్తూ రుణాలను చెల్లించాలని కోరారు. గత రెండేళ్ల కిందట జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆత్మకూరు బ్రాంచి లో 27 గ్రూపులకు రుణాలను చేనేత కార్మికులకు ఇచ్చినట్లు బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఒక గ్రూపులో నలుగురు సభ్యుల ప్రకారం చేనేత కార్మికులు ఉన్నట్లు తెలిపారు. ఒక్కొక్క చేనేత కార్మికుల గ్రూపుకు రెండు లక్షల రూపాయల ప్రకారం గ్రూపులోను ఇచ్చినట్లు తెలిపారు. 27 గ్రూపులకు గాను 54 లక్షలు రూపాయల ను చేనేత కార్మికులకు చెల్లించినట్లు తెలిపారు. అందులో భాగంగా రెండు గ్రూపుల సభ్యులు గత ఏడాది కిందట గ్రూప్ లోన్ లను తీసుకున్నారని మేనేజర్ తెలిపారు. చేనేత కార్మికులందరూ గ్రూపులోను లను చెల్లించాలని కార్మికులకు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఆత్మకూరు బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ నాగార్జున, ఫీల్డ్ ఆఫీసర్ కరుణాకర్, అమరచింత మాజీ ఎంపీటీసీ మహంకాల విష్ణు, చేనేత కార్మికులు పగుడాకుల నరసింహ, జయ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పాట్లను వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై ఈ నెలన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందని, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందు కుగాను వివిధ కమిటీలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆయా కమిటీలు వారికి కేటాయించిన విధులను తు.చ తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు పనిచేసే విధంగా షిఫ్ట్ పద్ధతిలో సిబ్బందిని నియమించాలని, ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే తక్షణమే కంట్రోల్ రూమ్ కి తెలియజేయాలని ఆదేశించారు. ఉత్సవాలు నిర్వహించినన్ని రోజులు తాగునీరు, 24 గంటల విద్యుత్ సరఫరా, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రథమ చికిత్సతో పాటు, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని ప్రాంతాల నుండి తగినన్ని బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించగా, రహదారులు పాడైనచోట మరమ్మతులు చేయించాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలలో మద్యం అరికట్టడంలో భాగంగా ఎక్సైజ్ శాఖ ప్రత్యేక బృందాలను నియమించాలని తెలిపారు. ఆహారపదార్థాలు కల్తీ జరగకుండా ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ తరఫున ఎటువంటి సంఘటనలు జరగకుండా బందో బస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళల భద్రత కు షీ టీమ్ లు ఏర్పాటు చేయనున్నట్లు,గతంలో జరిగిన పొరపాట్లు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జాతర ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేం ద్ర ప్రతాప్, ఆర్డీవో నవీన్ దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి మదనేశ్వర్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పద్మ ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి, డిపిఓ పార్థ సారథి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి ,దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధునేశ్వర్ రెడ్డి ,చిన్న చింతకుంట మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ డివైఎస్ఓ శ్రీనివాస్,మిషన్ భగీరథ మహబూబ్ నగర్,వనపర్తి ఎస్. ఈ .లు జగన్ మోహన్,వెంకట రమణ, ఈ.ఈ పుల్లా రెడ్డి తహసిల్దార్ ఎల్లయ్య ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఎంపీ ఓ అనిల్ కుమార్ తదితరులు వారి శాఖల ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలపై వారి కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు అధికారులు ప్రజాప్రతినిధులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రాంత అభివృద్దే నా లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

అసంపూర్తిగా ప్రాజెక్టులను వదిలేసారని మండిపడ్డారు, నియోజవర్గంలో ప్రతి మండలంలోని గ్రామానికి వట్టెం రిజర్వాయర్ ద్వారా ఒక లక్ష పదివేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క నియోజవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు 204 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు, మినోని పల్లి నుండి రాచూర్ తండా వరకు నాలుగు కిలోమీటర్లు బీటీ రోడ్డు కోసం రెండు కోట్ల 20 లక్షల నిధులు, మార్చాల నుండి యంగంపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల బీటి రోడ్డు కు 5 కోట్లు, వెల్దండ నుండి సిరిసనగండ్ల వరకు 22 కిలోమీటర్లు డబల్ లైన్ రోడ్డుకు 40 కోట్లు, జూపల్లి నుండి వంగూర్ గేటు వరకు మూడు కిలోమీటర్లు బీటీ రోడ్డు 9 కోట్లు, కోనాపూర్ నుండి మాడుగుల డబల్ రోడ్డు 21 కిలోమీటర్లు 45 కోట్లు, ఇర్విన్ దేవరకొండ రోడ్డు బీటి రోడ్డు 30 కోట్లు, తలకొండపల్లి కల్వకుర్తి 16 కిలోమీటర్లు 35 కోట్లు, మాడుగుల మండల కేంద్రంలో సిసి డ్రైనేజీ కోసం 15 కోట్లు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెల్లడించారు, పంచాయతీరాజ్ శాఖ నుండి మరో 91 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అవుతాయని తెలిపారు, ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 43 కోట్ల 32 లక్షలతో సిసి, డ్రైనేజీ పనుల కోసం నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు, నెల రోజుల్లో పనులు ప్రారంభించి పూర్తి చేస్తున్నట్లు తెలిపారు, రైతులకు ఇప్పటికే 18 వేల కోట్లు రుణమాఫీ కోసం నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు, రైతులు ఎవరు అధైర్యపడుద్దని ఈ నెలాఖరులోగా ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందన్నారు, కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు, గత తొమ్మిది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు, ఇప్పటికే కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుల ద్వారా గుర్తించి స్మార్ట్ డిజిటల్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు, అస్తవ్యస్తంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాడిద పెడుతున్నారన్నారు, అనవసరంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం బిఆర్ ఎస్ నేతలకు సిగ్గుచేటు అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తామని పేర్కొన్నారు, అనంతరం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకలతో అధికారంలోకి వచ్చిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది ఏళ్లలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా సరిగ్గా నెరవేర్చలేదని మండిపడ్డారు, పేపర్ లీకేజ్ లతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడారని అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంబడే ఎలాంటి లీకేజీలు లేకుండా పదివేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశామని, నిరుద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు, వివిధ శాఖలలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు, ఇది ప్రజాపాలన ప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసమే పని చేసే ప్రభుత్వం అన్నారు, చావు నోట్లో తలపెట్టి వచ్చినానని చెప్పిన కేసీఆర్, తెలంగాణ ఏ ఒక్క వ్యక్తి కొట్లాడితే రాలేదని యావత్ తెలంగాణ ప్రజలు పోరాడితే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు, కెసిఆర్ పాలనలో దొరల పాలన సాగిందని అందుకే ప్రజలు చరమగీతం పాడారన్నారు, అనంతరం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు, ఇప్పటికే పట్టణంలో దాదాపు 43 కోట్ల 32 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు, ఈ సమావేశంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి, భూపతిరెడ్డి, ఎజాస్, గోరటి శ్రీనివాసులు, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, శాన్వాజ్ ఖాన్, రామ్ రెడ్డి, మోతిలాల్, ప్రభాకర్ రెడ్డి, సంతు యాదవ్, రేష్మ బేగం, రమ కాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఆర్ అండ్ బి డిఈ నాగలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## మీసేవ అసోసియేషన్ రాష్ట్ర నూతన కమిటీలో జిల్లా వాసికి స్థానం



**నారాయణపేట మేజర్ న్యూస్:** తెలంగాణ మీసేవ రాష్ట్ర అధ్యక్షుడిగా భైరవ శంకర్, ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ మోహిద్, ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ల బాలరాజ్, కామిశెట్టి శ్రీనివాసరావులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం హైదరాబాద్ లో ఆబిడ్స్ లోని మీడియా ప్లేస్ ఆడిటోరియంలో జరిగిన మీసేవ అసోసియేషన్ సమావేశంలో నారాయణపేట జిల్లా నుండి కమ్రుద్దీన్ ను తెలంగాణ రాష్ట్ర మీసేవ ఫెడరేషన్ మీడియా ఇంచార్జ్‌గా అలాగే మీసేవ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అనుగొండ విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భవిష్యత్తులో మీసేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా నుండి రాష్ట్ర కమిటీకి అలాగే ప్రభుత్వానికి అసోసియేషన్ ద్వారా తెలియజేయవచ్చని మీసేవ నిర్వాహకుల సంక్షేమం కోసం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. నారాయణపేట జిల్లాకు స్థానం ఇవ్వడం పట్ల మీసేవ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు మహిముద్ అన్సారి మరియు కార్యవర్గం తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎస్సీలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి ఎస్సీ కుల సంఘాల సమాఖ్య వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని షెడ్యూల్డ్ కుల సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో జరిగిన ఆ సంఘం ప్రత్యేక సమావేశంలో మంత్రి నరసింహ, మామిడి సామేలు, బోయపల్లి నరసింహ, అంకిల రఘు మాట్లాడారు. కార్పోరేషన్ చైర్మన్, ఇతర కమిటీల కు దళితులనే చైర్మన్ పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ మీసేవ ఫెడరేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అనుగొండ విజయ్



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా మక్తల్ పట్టణ కేంద్ర మీసేవ నిర్వాహకుడు నారాయణపేట జిల్లా మీసేవ యూనియన్ ప్రధాన కార్యదర్శి అయిన అనుగొండ విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ నన్ను నమ్మి తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బైరా శంకర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మోయిాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ యావత్ మీసేవ నిర్వహాకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.. మీ సేవ హక్కుల కోసం పోరాడేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.

## కోస్గి మండల నూతన విద్యుత్ ఏఈగా వెంకటేష్



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి మండల నూతన విద్యుత్ శాఖ ఏఈ గా బోయ వెంకటేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణ పేట్ ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ ఏఈ గా వెంకటేష్ కోస్గి విద్యుత్ ఏఈ గా బదిలీపై వచ్చాడు. ఇక్కడ ఏఈ గా పర్వతాలు బదిలీపై హైదరాబాద్ వెళ్ళాడు. ఈ సందర్బంగా నూతన ఏఈ వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు మరియు వినియోగదారులకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సేవలందిస్తానని తెలియజేశారు. అనంతరం నూతన ఏఈ ని విద్యుత్ శాఖ ఉద్యోగులు అరుణ్ కుమార్, మల్కయ్య, శ్రీనివాస్, రంగయ్య, రామచందర్, విదే విద్యుత్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

## కిష్టాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో బోర్ డ్రిలింగ్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** కిష్టాపూర్ గ్రామంలో శివాలయం దగ్గర డాక్టర్ చిట్టెంపర్నిక రెడ్డి ఎమ్మెల్యే నిధులతో బోర్ డ్రిల్లింగ్ చేయడం జరుగుచున్నది కిష్టాపూర్ గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నూతనం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన బికెఎస్ రైతు సంఘం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భారతీయ కిసాన్ సంఘ్ కార్యాలయంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతనంగా పదవి స్వీకారం చేసిన చైర్మన్ జిల్లాల్పూర్ శివారెడ్డి రాంపురం ను షాలోతో ఘనంగా రాష్ట్ర జోనల్ ఉపాధ్యక్షుడు వెంకోబా అలాగే మార్కెట్ డైరెక్టర్ శరణప్ప ను వ్యవసాయ మార్కెట్ వ్యాపారి పొగాకు శివకుమార్ ను నగర కమిటీ సన్మానించారు. ఈ సంధర్బంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ శివ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట మార్కెట్ యార్డ్ రైతులకు వెన్నెముకగా ఉండి రైతుకు ఏ ఇబ్బంది ఉన్న వెంటనే మా దృష్టికి వచ్చిన వెంటనే న్యాయం చేసి రైతు సమస్యను పరిష్కరించడానికి నా వంతు సహాయశక్తుల ప్రయత్నించి న్యాయం చేస్తానని, మార్కెట్ యార్డ్ ఇంకా అభివృద్ధి పథంలో ఎంతైనా మీ సహాయ సహకారం మాకు అందించినట్లయితే సంపూర్ణంగా అభివృద్ధి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని, భూసార కేంద్రం లేని కారణంగా సారవంతమైన భూములు పంటలు పండడానికి ముఖ్యమైన కార్యాలయం అవసరమని తప్పకుండా ప్రయత్నించి ఎమ్మెల్యే పరిణిక రెడ్డి కి దృష్టికి తీసుకుపోయి ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలపడం జరిగింది ముఖ్యంగా నారాయణపేటలో రైతు వేదికలు లేనందున ప్రస్తుతము నాలుగు మండల లు ఉన్న పట్టణ మున్సిపాలిటీలో 24 వార్డులు ఉన్న రైతులకు వేదిక లేనందున భారతీయ కిసాన్ సంగం వారు మా దృష్టికి తీసుకు రావడం జరిగినది. ఇట్టి విషయాన్ని కూడా పై అధికారులకు తెలియజేసి మీ సహకారంతో నారాయణపేటలో రావడానికి ప్రయత్నిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శాసమూల బాలప్ప జిల్లా ఉపాధ్యక్షుడు పటేల్ రంగారెడ్డి జిల్లా సహకార్యదర్శి ప్రభు మిస్కిన్ నగర ఉపాధ్యక్షుడు తంగు విశ్వనాథ్ రెడ్డి ఉపాధ్యక్షుడు గొడుగు లక్ష్మీనారాయణ టింగునోళ్ల బుగ్గప్ప ఉపాధ్యక్షుడు రాము బాపనపల్లి, సింగారం నరసింహులు, కార్యదర్శి జంగిడి శ్రీనివాస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గన్నప ఉట్కూరు మండల అధ్యక్షుడు ప్రవీణ్ కాంత్ ఉపాధ్యక్షులు పీకే అంజయ్య వెంకటయ్య ఓబులాపురం పైగిడిమరి అధ్యక్షుడు నాగరాజు మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి ఆదం పాషా అమీన్పూర్ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫల్ ప్రాసెసింగ్ ప్లాంటును సందర్శించిన డా.బి.నీరజ ప్రభాకర్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** నవాబుపేట మండలం పరిధిలోని పోమాల్ గ్రామంలోని సీతాఫల్ ప్రాసెసింగ్ ప్లాంటును సందర్శించిన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకలపతి డాక్టర్.బి.నీరజ ప్రభాకర్. ఈ ప్లాంట్‌ను పోమాల్ గ్రామంలో "పాలమూరు రైతు డెవలప్మెంట్ సొసైటీ"ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు సీతాఫల్ ప్రాసెసింగ్ ప్లాంట్ ను గురువారం,వి.సి.డాక్టర్.బి.నీరజ ప్రభాకర్ సందర్శించారు. ప్లాంట్ నిర్వాహకులను అభినందిస్తూ ఈ సందర్భంగా ఆమెరైతుల తో మాట్లాడుతూ అధిక మార్కెట్ రేటు పొందాలంటే గుజ్జు రంగు మారకుండా ఉండేందుకు కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అంటూ సీతాఫలం మొక్కల్ని,పెంచేలా ప్రయోగాలు చేపట్టాలని ఈ ప్రాసెసింగ్ ఉత్పత్తులు ఎక్కువకాలం మార్కెట్ వినియోగదారులకు లభించేవిధంగా అవసరమైన పరిశోధనలు చేపట్టాలని శాస్త్రవేత్తలను, ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ అధికారి డాక్టర్.ఎం.రాజశేఖర్ డా.పిడిగం, సైదయ్య, పాలమూరు రైతు డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,సొసైటీ మెంబర్లు రామ్మోహన్ రెడ్డి, రాములు, శ్రీరాంఅంజనేయులు, భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిగే గజేందర్ గౌడ్, నవాబుపేట్ మండల బికెఎస్, ఉపాధ్యక్షులు రఘునందన్ రెడ్డి,పోమాల్ అధ్యక్షులు హరగణపతి, మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి : బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్ :** రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సంవత్సరానికి ఎకరాకు 15 వేల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయం అందజేస్తామని చెప్పి మాట తప్పుతుందని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ దాటిపోయిన ఇప్పటికీ రైతు భరోసానిధులను రైతుల ఖాతాలలో జమ చేయలేక రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు భరోసా రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. దీంతోపాటు రైతు రుణమాఫీ కూడా రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా త్వరితగతిన రుణమాఫీ చేయాలన్నారు. లేదంటే రైతులకు న్యాయం జరిగే విధంగా రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి బూతుకు వెళ్లి సభ్యత్వాలు అధికంగా అయ్యేవిధంగా కార్యకర్తలందరూ కృషి చేయాలన్నారు. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి జిల్లా నాయకులు అల్లే భీమయ్య మండల నాయకులు సిల్వేరు సైదులునవీన్ రెడ్డి యాదయ్య కొమ్ము మల్లేష్, సైదులు, కృష్ణ, రాఘవేందర్, భాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు : కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థులు చదువుకుంటున్న సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన కెవిపిఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత పదేళ్ల నుండి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్చార్జీలు పెరగనందున విద్యార్థుల కు నాణ్యమైన భోజనం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలపై కెవిపిఎస్,విద్యార్థి సంఘాలు, ఆందోళన చేసిన ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలంటే మెస్ చార్జీలు 2500 పెంచాలని, రాష్ట్రంలో అన్ని సంక్షేమ హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో దళితులపై దాడులు చేసిన నిందితులపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య,జిల్లా నాయకులులక్ష్మీదేవి,వెంకట్ రాములు, ఆది విష్ణు, కంకర రాములు,హనుమంతు పాల్గొన్నారు.

## విష సర్పాల పట్ల అప్రమత్తత అవసరం : లింగాల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శివశంకర్

**లింగాల, మేజర్ న్యూస్:** విశ్వసర్పాల పట్ల అప్రమత్తత అవసరమని, గత కొన్ని రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాలు కారణంగా పాము కాటుల సంఖ్య పెరుగుతుందని లింగాల ప్రభుత్వ వైద్యాధికారి శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఒక్క రోజే ఇద్దరు పాము కాటుకు గురైనట్లు తెలిపారు. రైతులు తెల్లవారుజామున, రాత్రి వేళల్లో పొలాల్లోకి వెళ్లే సమయంలో చూడకుండా వాటిని తొక్కడంతో అవి కాటు వేస్తుంటాయని, అందుకే రైతులు వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పొలాలు, పొదలు ఉన్న వద్ద పాములు ఎక్కువగా సంచరిస్తుంటాయని, అజాగ్రత్తగా ఉంటే కాటు వేస్తాయని తెలిపారు. పొలంగట్లు, కాల్వగట్టు, పశువుల పాకలు, గుబురు ప్రదేశాలు, గడ్డివాములు, పెంట దిబ్బల్లో విష పురుగులు ఎక్కువగా ఉంటాయని, రాత్రి సమయాల్లో పొలాల్లో తిరిగే వారు, అక్కడ నిద్రించేవారు అధికంగా పాముకాటుకు గురవుతున్నారని ఆయన వివరించారు. విషసర్పాలు కాటేసినప్పుడు నాటువైద్యం, పసర్లు, మంత్రాల పేరిట ఆసుపత్రికి రాకుండా ఆలస్యం చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పాము కాటేసిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని చికిత్స చేయించాలని సూచించారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** జైన మందిర్ గురువు పరమ పూజ్య ఆచార్య భగవంత్ శ్రీ విజయరాజ్ తిలక్ సురీశ్వర్ మహారాజ్ జీ 103 వ జయంతి సందర్భంగా కస్తూర్ రాజ్ మోక్ష ఆరాధన ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కున్సిలో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిలు అందజేశారు. సుమారు రూ.35 వేలు విలువ గల 400 నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ లను ట్రస్ట్ అధ్యక్షులు శ్రేణిక్ కుమార్ దోక, ఉపాధ్యక్షులు భరత్ శేట్, దిలీప్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు,సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తమ లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఆనంతరం విద్యార్థుల కు విద్యకు ఉపయోగపడే నోట్ బుక్స్ , పెన్నులు అందజేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ప్రధానోపాధ్యాయులు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శివరాజప్ప సౌకారి, మాజీ జడ్పిటిసి అనసూయమ్మ, రిటైర్డ్ హెచ్ఎం రామ్ చందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సంతోషి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మక్తల్ మండలానికి కొత్తగా 30 మంది ఉపాధ్యాయులు నియామకం : మండల విద్యాధికారి అనిల్ గౌడ్



**మక్తల్ మేజర్‌న్యూస్:** డీఎస్సీ 2024 లో ఎన్నికై నూతనంగా మక్తల్ మండలంలోని వివిధ పాఠశాలలకు 30 మంది ఉపాధ్యాయులు చేరారు. యస్ జి టి -19, ఎస్ఎ సోషల్-3, ఎల్ పి తెలుగు -2, ఎస్ఎ బయోసైన్స్ -2, ఎస్ఎ మాథ్స్ - 1, ఎస్ఎ ఇంగ్లీష్ -1, ఎస్ఎ తెలుగు -1, ఎస్ఎ ఉర్దూ -1 మొత్తం 30 మంది ఆయా విషయాలలో వివిధ పాఠశాలలలో చేరారు అని ఒక ప్రకటనలో మండల విద్యాధికారి అనిల్ గౌడ్ తెలియజేశారు. విద్యార్థులు మండలాన్ని ముందంజలో ఉంచాలని, మీ ప్రతిభకు పదును పెట్టి పిల్లలకు నూతన ఉత్తేజంతో బోధించాలని ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి అనిల్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.ఎల్లప్ప, జి.బాబు, రాష్ట్ర అసోసియేట్ రమేష్ గాయత్రి, విదుర్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి రామ్ కిరణ్, మండల అధికార ప్రతినిధి డి వెంకటేష్, ఉపాధ్యాయలు వరుణ్, మారుతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యకు నాంది ఉపాధ్యాయుల నియామకం - ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు

**లింగాల, మేజర్‌న్యూస్:** నాణ్యమైన విద్యకు నాంది ఉపాధ్యాయుల నియామకమని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు, లింగాల మండల అధ్యక్షులు మానుపాటి అరవిందు అన్నారు. గురువారం ఎస్ టి యు సభ్యత్వాల నమోదులో భాగంగా లింగాల మండలంలో కొత్తగా పాఠశాలలలో నియామకమైన ఉపాధ్యాయులను కలిసి స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వం ఇచ్చినట్లు వారు తెలిపారు. అప్పాయిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల, ప్రాథమి కోన్నత పాఠశాలతో పాటు చెన్నంపల్లి, శ్రీరంగాపూర్, పద్మన్నపల్లి, బల్మూరు మండలంలోని అంబగిరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తదితర పాఠశాలలను సందర్శించినట్లు వారు తెలిపారు. నాణ్యమైన విద్యను మారుమూల ప్రాంతాల లోని బడుగు బలహీన వర్గాల పిల్లలకు అందించుటకు ప్రతి సంవత్సరము ఖాళీలకు తగినట్లు డీఎస్సీ నిర్వహించే భరోసాను ప్రభుత్వం ప్రజలలో కల్పించడం పట్ల ఇది ఒక ముందడుగు అని అన్నారు. ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం పట్ల 78 సంవత్సరాల స్టేట్ టీచర్స్ యూనియన్ హర్షం ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వం 5 పెండింగ్ డిఏలను ఇవ్వాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

## గ్యాస్ సిలిండర్ ప్రోసిడింగ్ కాపీలను అందజేసిన పంచాయతీ కార్యదర్శి మంజుల




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకంలో భాగంగా గ్రామానికి ప్రభుత్వం మంజూరు చేసిన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రోసిడింగ్ కాపీలను గురువారం గ్రామపంచాయతీ కార్యదర్శి మంజుల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ మహిళలు తదితరులు ఉన్నారు.

## బిజీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి







**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో ఘనంగా వాల్మీకి జయంతి పురస్కరిం చుకొని గురువారం మండల వాల్మీకులు సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం వాల్మీకి సంఘం అధ్యక్షులు గడ్డం నర్సింలు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య పాల్గొనడం జరిగింది. వాల్మీకి జయంతి పురస్కరించుకొని వాల్మీకి మహర్షికి పూలదండలు వేసి కాయ కర్పూర హారతులతో నైవేద్యం సమర్పించారు. తర్వాత కమ్యూనిటీ హాల్ రుబ్బెన కట్ చేసి శిలాఫలకాన్ని ఓపెన్ చేసి ప్రారంభించడం జరిగింది. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి సంఘ నాయకులు మాట్లాడుతూ వాల్మీకులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహకార పథకాలు లేవని కేవలం కాయకష్టం చేసుకుని బతకడం తప్ప బతుకుదెరువు కోసం ప్రభుత్వాలు ఇంతవరకు ఎలాంటి సంక్షేమ పథకాలు పెట్టలేదని అన్నారు. అన్ని కులాస్తులకు చేతురుత్తులు ఉన్నాయి కానీ మా వాల్మీకులకు లేవని తెలిపారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ఎన్నో సార్లు మొరపెట్టుకున్న మా వాదనను ఎవ్వరు పట్టించుకోలేదు, ఇప్పుడు ఉన్న ప్రభుత్వం గ్రహించి అసెంబ్లీలో వాదన వినిపించాలని ఎమ్మెల్యేను సభాముఖంగా కోరారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నా వంతుగా అసెంబ్లీలో తప్పకుండా అడుగుతానని తెలిపారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఆయా గ్రామాలలో అవసరమైన ఊరికి బీసీ కమిటీ వాళ్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శరణప్ప, కృష్ణారెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, సుధీర్, ఉమాపతి, అయ్యన్న, వెంకటన్న, ఆంజనేయులు, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సైకిలింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు గత నెల 14 ,15 తేదీలలో నిజామాబాద్ జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో దక్షిణ భారతదేశ స్థాయి (సౌత్ జోన్) కేలో ఇండియా ఉమెన్స్ రోడ్ స్పీడ్ పది కిలోమీటర్ల సైకిల్ పోటీలలో, నారాయణపేట జిల్లా నుండి 22 మంది బాలికలు పాల్గొని , ప్రశంసా పత్రాలు మెడల్స్ పొందిన బాలికలను అలాగే మెదక్ జిల్లా రామాయణం పేట లో జరిగిన మౌంటెన్ సైకిల్ రేస్ లో పాల్గొన్న విద్యార్థులను ఈ రోజు ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేసి అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి బాగా ఆడాలని సూచించారు. క్రీడల్లో బాగా రాణిస్తే రెండు శాతం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, రాబోవు జాతీయ స్థాయి క్రీడల్లో బాగా రాణించాలని, క్రీడల వలన బంగారు భవిష్యత్తు ఉంటుందని మరియు మానసిక ఉల్లాసము, శారీరక దారుఢ్యం సమాజంలో గౌరవం సంపూర్ణ ఆరోగ్యము ఉంటాయని, మీకు సైకలింగ్ క్రీడల్లో కోచింగ్ ఇస్తు గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికితీస్తున్న విశ్రాంత పీఈటి బి గోపాలంను, పిటి మాస్టర్ లను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పిటీ మాస్టర్లు సి.అమ్రేష్, స్వరూప, పుష్పలత, దామోదర్, మధు, సైక్లింగ్ పోటీలలో పాల్గొన్న బాలికలు: బి.అనిత, సి. అక్షయ, గాయత్రి, వి.లావణ్య , బి.పల్లవి, జైత్ర, ఎం.సృజన, పి .శ్రావణి ,ఎం. శైలజ, ఆర్.అశ్విని , శోభ,శృతి, శ్రావణి, అక్షర, హారిక ,మల్లేశ్వరి, సింధు ,ఎం. పల్లవి, త్రివేణి, శిరీష, జయలలిత మొదలగు వారు పాల్గొన్నారు.

## బహిరంగ వేలం పాట

**ఐజ మేజర్ న్యూస్:** అయిజ పురపాలక సంఘ పరిధిలో కొత్తగా నిర్మాణము అయిన వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ సముదాయములోని నలభై (40) ఆర్ సి సి షాపులకు మరియు నలభై ఆరు (46) నాన్ ఆర్ సి సి షాపులకు జిల్లా గెజిట్(01/2024) 18.09.2024 ననుసరించి బహిరంగ వేలము 07.10.2024 రోజున నిర్వహించుటకు, బహిరంగ వేలములో పాల్గొనుటకు దరఖాస్తు 19.09.2024 గురువారం రోజు ఉదయం 10:30 గంటల నుండి 28.09.2024 శనివారం సాయంత్రం 5:00 గంటల వరకు మున్సిపల్ కార్యాలయము యందు స్వీకరించుటకు గాను, సెక్యూరిటీ డిపాజిట్ రూ.50,000/-లు మరియు సాల్వేన్సీ సర్టిఫికెట్ విలువ రూ. 5,00,000/-లతో సమర్పించుటకు 19.09.2024 రోజున ప్రచురించడం జరిగినది. అట్టి బహిరంగ వేలములో పాల్గొనుటకు గాను ఆసక్తి కనపరచకుండా, వీధి వ్యాపారులు సెక్యూరిటీ డిపాజిట్ రూ.50,000/-లను తగ్గించమని మరియు సాల్వేన్సీ సర్టిఫికెట్ విలువ రూ.5,00,000/- మినయింపు ఇచ్చుటకు కోరగా, అట్టి ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్, జోగులాంబ-గద్వాల జిల్లా వారికి సమర్పించగా, వారు సెక్యూరిటీ డిపాజిట్ రూ.50,000 లకు బదులుగా రూ.25,000/- మరియు సాల్వేన్సీ సర్టిఫికెట్ విలువ రూ. 5,00,000/-లకు బదులుగా రూ.2,50,000/- ల ప్రకారంగా మరల తిరిగి అట్టి బహిరంగ వేలము నిర్వహించుటకు తెలియజేసియున్నారు. ఇట్టి విషయము కౌన్సిల్ 17.10.2024 రోజున తీర్మాణి0చియున్నారు. కావున, ప్రస్తుతం అట్టి బహిరంగ వేలము తిరిగి మరల నిర్వహించుటకు గాను, బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు తిరిగిరాని దరఖాస్తు రుసుము రూ. 500=00 చెల్లించి దరఖాస్తు పొంది, ధరఖాస్తుతో పాటు రూ.25,000=00 %ణ.ణ%. డిపాజిట్ రూపములో శ్రీయుత కమీషనర్, పురపాలక సంఘం, అయిజ వారి పేరిట మరియు సోలవని సర్టిఫికెట్ విలువ రూ.2,50,000/- సంబంధిత అధికారుల నుండి పొంది దరఖాస్తు 18.10.2024 శుక్రవారం రోజు ఉదయం 10:30 గంటల నుండి 26.10.2024 శనివారం సాయంత్రం 5:00 గంటల వరకు మున్సిపల్ కార్యాలయము యందు సమర్పించగలరు. గడువు తరువాత వచ్చిన డిడిలను లు స్వీకరించబడవు. మరియు 30.10.2024 బుధవారం నాడు ఉదయము 11:00 గంటలకు వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ సముదాయములో బహిరంగ వేలము నిర్వహించబడును. జిల్లా గెజిట్(01/2024) 18.09.2024 యందు పొందుపరచిన మిగితా వేలం షరతులు యధాతథంగా అమలుపరచబడును. అట్టి వివరములు మునిసిపల్ కార్యాలయం నందు సంప్రదించి పొందగలరు.

## గ్యాస్ కొరకు నిరీక్షణ





**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ మున్సిపాలిటీలో ని ప్రజలు గ్యాస్ కొరకు గురువారం రోజు నిరీక్షించాల్సి వచ్చింది. ప్రజలు గ్యాస్ సిలిండర్ల వాహనం రాక రోడ్లపై మధ్యాహ్నం వరకు నిరీక్షించి గ్యాస్ యజమానింపై మండిపడ్డారు. వృద్ధులు గ్యాస్ సిలిండర్లను పెట్టుకొని వర్షంలోనే నిరీక్షిస్తూ ఉండాల్సి వచ్చింది. మధ్యాహ్నం వరకు గ్యాస్ సిలిండర్ వాహనం రాకపోవడంతో అలంపూర్ లోని ప్రజలు తీవ్ర నిరాశకు గురికావాల్సి వచ్చింది. గృహాలలో గ్యాస్ సిలిండర్లు అయిపోవడంతో ప్రజలు వంటలు చేసుకోకుండా అలాగే ఉండిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం తర్వాత అలంపూర్ లోని న్యూ ఫ్లవర్స్ కాలంలో గ్యాస్ సిలిండర్ల వాహనం రావడంతో సిలిండర్ల వాహన సిబ్బందిపై ప్రజలు తీవ్ర నిరాశకు గురి అవుతూ గొడవ దిగారు. సిబ్బంది మాత్రం ఎవరికీ ఆన్లైన్లో బుక్ చేసుకున్న వారికి ఓటిపి వస్తే వారికి మాత్రమే సిలిండర్లను ఇస్తామని చెప్పడంతో సిబ్బందిపై ప్రజలు ఆక్రోషన్ వ్యక్తం చేశారు. గతంలో ఇలా ఎందుకు చేయలేదని అప్పుడు సిలిండలను ఎప్పుడు అయిపోతే అప్పుడు ఇస్తుండేవారని ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని అలంపూర్ లోనే స్టాక్ పాయింట్ ఏర్పాటు చేస్తే మాకు సిలిండర్లు చాలా సులువుగా తెచ్చుకునే వాళ్లమని అలంపూర్ లోనే సిలిండర్ స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేయకపోవడం మీ నిర్లక్ష్యం కాదని గ్యాస్ సిబ్బందిపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ యజమాన్యం ఇష్టం వచ్చినట్లు ఆలంపూర్ ప్రజలతో చెలగాటం ఆడుకుంటున్నారని ప్రజలకు కావలసిన సిలిండలను అందించకుండా వారికి ఇష్టం వచ్చినట్లు సిలిండర్లను ప్రజలకు అందిస్తున్నారని ఈ విషయం సంబంధించి అధికారులు ఎందుకు దృష్టి పెట్టడం లేదని ఓ సమయంలో అధికారుల పై ప్రజలు తీవ్రంగా మండిపడవలసి వచ్చింది. ఏదేమైనా అలంపూర్లో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసేంతవరకు వదిలే ప్రసక్తి లేదని ఆలంపూర్ ప్రజలు గ్యాస్ ఏజెన్సీ పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రఫీ, రమేష్, కొంతమంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను ఆదుకోండి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ధన్వాడ మండల శాఖ ఆధ్వర్యంలో గత నెల రోజుల నుంచి ఎండతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి నేలరాలి తీయడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది మాపై దయవుంచి ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలని తహసీల్దార్ ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాకం సురేందర్ పంది రామచంద్రయ్య శివరాజ్ గోవర్ధన్ గౌడ్ కురుమూర్తి యాదవ్ వివిధ గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిగ్రీ మరియు పీజీ కళాశాలల రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో గురువారం రోజున తెలం గాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కాలేజీ ల నిరవధిక బంద్ లో భాగంగా గురువారము అయిజ మండలం కేంద్రంలో ఉన్న గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం కలిసి ఐజ మండల తాసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు. ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడదల చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ పాఠశాలల కళాశాలలో ఉపాధ్యాయులు యాజమాన్యాలు ఉన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ రాక పాఠశాలలో కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేక విద్యార్థులకు అన్యాయం చేయలేక చాలా సతమతమవుతున్నామని ఒక న్యా యం చేస్తూ రియంబర్స్మెంట్‌ను సత్వరమే అంచు లోపల విడుదల చేయాలని అన్నారు.

## షాపులు ఏర్పాటు చేసుకోవడానికి ఇచ్చిన పర్మిషన్లు ఆర్టీసీ డిపో ఉపసంహరించుకోవాలి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి కొత్త బస్టాండ్ దగ్గర నూతనంగా షాపు ఏర్పాటు చేసుకోవడానికి ఇచ్చినటువంటి అనుమతిని ఆర్టీసీ డిపో వెంటనే ఉపసంహరించుకోవాలని స్థానికంగా ప్రజలు కోరుకుంటున్నారు ప్రజల రద్దీగా ఉండే ఏరియాలో టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనాలు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నాయి గతంలో రోడ్డు విస్తరణ భాగంగా గోడలను తొలగిస్తే వాటిని ఆర్టీసీ అధికారులు రోడ్డు విస్తరణకి వ్యతిరేకంగా అడ్డుపడడం జరిగింది,ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని చెప్పిన ఈ రోజేమో కొత్తగా షాపులు పర్మిషన్ ఇవ్వడం వల్ల ప్రజలకు ఇంకా ఇబ్బందికరంగా ఉంటుంది కావున వెంటనే ఉపసంహరించుకోవాలని ఆర్టీసీ డిపో అధికారులకి స్థానిక ప్రజలు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ డిమాండ్ చేస్తున్నారు.

## బిట్టి రోడ్డు మంజూరు చేశారని పాలాభిషేకం



**వెల్దండ. మేజర్ న్యూస్ :** తిమినోనిపల్లి గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బీటీ రోడ్డు మంజూరు కావడం పట్ల గురువారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి . రాష్ట్ర మంత్రులు సీతక్క. దామోదరరాజనర్సింహం .కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఎంపీ మల్లు రవి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా బీటీ రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాన్ని గుర్తించి బీటి రోడ్డు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# రామాయణం ద్వారా సమాజానికి మానవ విలువలు నేర్పిన వాల్మీకి మహర్షి

- వనపర్తిలో నియంత పాలనకు చమర గీతం పాడి.. ప్రజాపాలనకు శ్రీకారం చుట్టాం
- పదేళ్ల క్రితమే మున్సిపాలిటీ తీర్మానం ఇచ్చిన వాల్మీకి విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదు
- 2014 నుండి 2023 వరకు జరిగిన అభివృద్ధిపై రాజీవ్ చౌక్ లో చర్చకు సిద్ధమా..?
- గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే 80 శాతం ప్రాజెక్టులు పూర్తి
- వాల్మీకి విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వాల్మీకి మహర్షి రచించిన రామాయణం తోనే సమాజం మానవ విలువలు నేర్చుకుందని వనపర్తి నియోజకవర్గం లో నియంత పాలనకు ప్రజలు చమర గీతం పాడి ప్రజా పాలనకు అవకాశం కల్పించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పేర్కొన్నారు గురువారం వాల్మీకి జన్మదినాన్ని పురస్కరించుకొని వనపర్తి వివేకానంద చౌరస్తాలో వాల్మీకి విగ్రహా ఏర్పాటుకు స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు వాల్మీకి సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి ప్రస్తుత సమాజానికి స్ఫూర్తి ప్రాధాత అనీ ఎమ్మెల్యే మేఘా రెడ్డి కొనియాడారు. వాల్మీకి జయంతి పురస్కరించుకొని మొదటగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, వనపర్తి జిల్లా ఐ.డి.ఓ.సీ లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వివేకానంద చౌరస్తా లో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ కు భూమి పూజ చేసారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనుషులు సత్ప్రవర్తన, సన్మార్గంలో అలవర్చుకోవడం మహర్షులవుతారనడానికి మహర్షి వాల్మీకి జీవితం అందుకు ఆదర్శమని అన్నారు ఆత్మగౌరవంకు విలువనివ్వని గత బి ఆర్ ఎస్ నియంతపాలన కు ప్రజలు చరమగీతం పాడారని గుర్తుచేసారు బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు కేవలం టెంకాయలు,కొట్టుడు,ఫ్లెక్సీలు కట్టడానికే పరిమితమయ్యాయని దుయ్యబట్టారు. వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలం మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ఇచ్చిన,పది సంవత్సరాల కాలం లో విగ్రహంను ఎందుకు ఏర్పాటు చేయలేక పోయారనీ ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ హయాంలో 80 శాతం పూర్తి అయిన సాగునీటి కాలువలకు కన్నాలు పెట్టి,రైతులకు తానే నీరందించామని చెప్పుకోవడం విడ్డురంగా ఉందన్నారు 2014 నుండి 2023 వరకు వనపర్తి నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి పనుల పై తాను రాజీవ్ గాంధీ చౌరస్తాలో చర్చకు సిద్ధమని తాము చేపట్టిన భూతద్దపు అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ వీసిరారు ఈ కార్యక్రమంలో వనపర్తి కౌన్సిలర్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న వంట ఏజెన్సీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పనిచేస్తున్న వంట ఏజెన్సీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం అమరచింత మండల కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ భాస్కర్ సింగ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా పనిచేస్తున్న కార్మికులకు జీతాలను పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెల వన్త ఏజెన్సీలకు బిల్లులను సక్రమంగా చెల్లించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వంట ఏజెన్సీల కార్మికులకు జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. మెనూ బిల్లులు, గుడ్ల బిల్లులు పెంచాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోవిందమ్మ, కార్మికులు సంధ్య, రాజమ్మ, గోవిందమ్మ, కృష్ణమ్మ, వెంకటమ్మ, మల్లమ్మ, లక్ష్మి, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# కనీసం మద్దతు ధర విషయంలో కేంద్రం వివక్ష తగదు

**- వరి, పత్తి పంటలకు ఎంఎస్పి పెంచాలన్న కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**



**కొత్తకోట మేజర్ న్యూస్ :** రైతులు పండించే పంటలకు కనీసం మద్దతు ధర విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా వ్యవహరించడం తగదు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతులు పండించే పంటలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో పత్తికి మద్దతు ధర క్వింటాలు రూ.8,257 చెల్లిస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో పండిస్తున్న పత్తికి మాత్రం రూ.7, 521 మాత్రమే చెల్లించడం సరికాదని అన్నారు. పత్తికి కేంద్రం చెల్లించే మద్దతు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఎందుకు ఉందనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వన్ నేషన్ వన్ మార్కెట్ అనే కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్ వన్ ఎం ఎస్పీ అని ఎందుకు అనడం లేదన్నారు. దక్షిణ భారతదేశంలో పండే వరి, పత్తి పంటలకు వచ్చే రబీ సీజన్ గల కనీస మద్దతు ధరను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్కువ పండించే పంటలకు కాకుండా అష్ట కష్టాలు పడి నష్టపోతూ పండిస్తున్న పంటలకు ఎంఎస్పి పెంచాలని.. తెలంగాణలో పంటల సాగును ప్రోత్సహించి రైతులకు మెరుగైన ఆదాయం సమకూర్చేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షం పత్తి పంట దెబ్బతిందని, పంట చేతికి వచ్చే సమయంలో వర్షం కురుస్తుండడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

# జాతీయస్థాయి క్రీడల్లో వనపర్తిని అగ్రస్థానంలో నిలపాలి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి ఉన్నత చదువుతోపాటు క్రీడల్లోను నైపుణ్యత సాధించి జాతీయస్థాయి క్రీడల్లో వనపర్తి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. గురువారం ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే రాష్ట్ర జాతీయస్థాయిలోను మంచి గుర్తింపు ఉంటుందని విద్యతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నత చదువులు అభ్యసించి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా క్రీడా శాఖ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
18 అక్టోబరు 2024

# బాల కార్మిక చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

## - అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం. శ్రీదేవి




**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పి.ఎస్ .సింధుజ కోచింగ్ సెంటర్ పాఠశాల, నాగవరం గ్రామం గురువారం, వనపర్తి జిల్లాలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.శ్రీదేవి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ వేక్ యప్ గురించి తెలియజేస్తూ అత్యాశకు పోయి తమ డబ్బులు పోగొట్టుకోకూడదని వివరిస్తూ బాల్య వివాహ నిరోధక చట్టం బాల కార్మికుల చట్టాల గురించి వివరించారు. నేటి యువత ఆన్లైన్ గేమ్స్ కు బానిసలై తల్లిదండ్రుల వద్దడబ్బులను తీసుకుని అనేక చెడు అలవాట్లకు పాల్పడి పోగొట్టుకుంటున్నారు అని తెలియజేశారు. న్యాయవాది యన్.లక్ష్మి బాలలు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు .పాఠశాల సిబ్బంది అశ్విని, స్వప్న, విజయ రాణి పిత్ళ వాక్య పరిపాలన విధానం గురించి క్షుణ్ణంగా వివరించారు. లోక్ అదాలత్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతి చెందిన బాల్యమిత్రుని కుటుంబానికి అండగా స్నేహితులు

## - రూ: 50 వేలు లు అందజేసిన 10 వ తరగతి మిత్రులు



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** 2000-2001 బ్యాచ్ చెందిన %గ్రానూ% పెద్దమందడి పాఠశాల లో చదువుకున్న తోటి విద్యార్థి పాలెం కే.రమేష్ గుండె పోటుతో మరణించడం జరిగింది.తోటి విద్యార్థులంతా కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50,000 రూపాయలను అందించి ఆపదలో ఉన్న కుటుంబ సభ్యుల ఆదరిచి ,పరామర్శించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మల్లేష్. వెంకటస్వామి రమేష్ భగవంతు రఫి నరసింహ రాము చేద్రామొగిలి అంజి పరమేష్ నరసింహ హనుమంత్ సాయిబాబు నాగరాజు రాములు రామస్వామి మన్యం తదితరులు పాల్గొన్నారు. రమేష్ కుటుంబ సభ్యులు భర్త బాల్య స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముమ్మలపల్లి గ్రామం లో గుజ్జుల బుచ్చన్న నాయుడు తమ్ముడు నరసింహానాయుడు కుమారుడు వివాహానికి మండల కాంగ్రెస్ నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపత్య జీవితంలోకి అడుగెడుతున్న వధూవరులు భాగస్వామ్య జీవితంలో ఒకరినొకరు అర్థం చేసుకుంటూ సుఖ దుఃఖాలలో పాలుపంచుకుని వంశాభివృద్ధి తో పాటు అష్టైశ్వర్యాలతో తులతూవుగాలని ఆశీర్వదించారు. వివాహ వేడుకలు హాజరైన వారిలో కొత్తకోట కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎన్.జే బోయజ్, వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, సిడిసి చైర్మెన్ గోల్ల బాబన్న, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పాపయ్య రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ అదుపుతప్పి ఒకరు మృతి, ఇద్దరికీ గాయాలు



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** వర్నె గ్రామానికి చెందిన అంజన్న, కురుమన్న, కురుమన్న ముగ్గురు కలిసి కొంకనోని పల్లికి ఎంగేజ్మెంట్ నిమిత్తం వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా చిన్నచింతకుంట మండల పరిధిలోని ఉంద్యాల గ్రామ శివారులో మోటార్ సైకిల్ అదుపుతప్పి క్రింద పడ్డారు అంజన్నకు తలకు రక్త గాయాలై తీవ్ర రక్తస్రావమై పేరూరు ఆసుపత్రి నందు మృతి చెందారు. మిగతా ఇరువురిని గాయాలు కాగా చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తికి భార్య 5 మంది ఆడపిల్లల సంతానం కలరు. కేసు నమోదు చేసుకొని స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి శ్రీనివాసరెడ్డి పోస్టుమార్టం నిర్వహించి, శవాన్ని వారి బంధువులకు అప్పగించి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.

# చిల్డ్రన్స్ హోమ్‌ని ఆకస్మికంగా తనకి చేసిన సీనియర్ సివిల్ జడ్జి





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని బోరం బావి తగ్గారా ఉన్న చిల్డ్రన్స్ హోమ్ ని సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ గురువారం అకస్మాత్తుగా తనకి చేశారు. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ హోమ్ లో అందరు హోమ్ లో ఉన్నారా హాజరు పట్టికను పరిశీలించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, హోమ్ లో పనిచేస్తున్న స్టాఫ్ మెంబర్స్ డైలీ వస్తున్నారా అజరుపట్టికను, వాళ్ళ డ్యూటీస్ కరెక్ట్ చేస్తున్నారా అటెండెన్స్ రిజిస్టర్లు చూసారు . దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టరు లను, సీసీటీవీ పోటేగినిలను, చైల్డ్ మూవ్మెంట్ రిజిస్టట్, చిల్డ్రన్స్ ని ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము తల్లిదండ్రులకి మరియు సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా రిజిస్టర్ తనిఖీ చేసారు. తల్లిదండ్రుల తో పర్మిషన్ మరియు సంతకాలు తీసుకుంటున్నారా అని తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టర్స్ సంబంధిత అధికారి చేత పర్మిషన్ తీసుకోని రిజిస్టర్స్ వ్రాయాలి అన్నారు. స్టాక్ ప్రతి రోజు ఎంట్రీ చెయ్యాలి, స్టాక్ రిజిస్టార్ ప్రకారం ఎంట్రీ ఉన్నాయా చూసారు. చిల్డ్రన్స్ కీ ఆహార దిన పట్టికను అడిగి తెలుసుకున్నారు గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అడిగారు, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఇది వాన కాలం గనుక పిల్లలకి ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసారు, బెడ్ చీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఈ వానకాల సమయంలో ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు. చిల్డ్రన్స్ కి ఇలాంటివి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బం దులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచి సొంత ఇంటి లాగా చూసుకోవాలని పని చేసే సిబ్బందికి ఆదేశించారు. న్యాయమూర్తి గారు సొంత పిల్లల మాదిరిగా వల్ల హోంవర్క్ బుక్కులు, చూశారు. టైం కి నోటుబుక్కులు ఇస్తున్నారా చదివే బుక్కులు ఇస్తున్నారా ప్రతి ఒక్కరు స్కూల్ కి వెళ్తున్నారా, చిల్డ్రన్స్ వాళ్ళ చదువులు చదువుతున్నారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారుచేసిన పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్, మరియు పెయింటింగ్ చూసి చిల్డ్రన్స్ ని అభినందించారు. తదుపరి చిల్డ్రన్స్ కి బనానాస్, ఆపిల్స్ హల్పాహారం న్యాయమూర్తి చిల్డ్రన్స్‌కి అందజేశారు. సిబ్బందితో మాట్లాడుతూ స్టూడెంట్స్ కి చదువుతోపాటు అన్ని విధాల ఆట పోటీలు డాన్స్, కరిక్యులర్ యాక్టివిటీస్ ఇతర సంబంధించినవి నేర్పించమని ఈ చిల్డ్రన్స్ హోమ్ లో ఉన్న ప్రతి ప్రతి విద్యార్థినీ మన సొంత పిల్లలు మాదిరి చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి మెంబెర్ రాధా. కమల, డిసిపిఓ తిరుపటయ్య, పరలీగల్ వాలంటీర్స్, చిల్డ్రన్స్ హోమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బజరంగ్ దళ్ భారీ ఆందోళనలు

## - విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి

**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు హిందూ దేవాలయాల పై దాడులు పెరిగిపోతున్నాయని.. వాటిని అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోందని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆందోళన వ్యక్తం చేస్తుంది. దేవాలయాలకు రక్షణ కల్పించాలని.. హిందువుల మనోభావాలను గౌరవించాలని దేవతామూర్తుల విగ్రహాలను ధ్వంసం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చింది. శనివారం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భారీ ధర్నాలు నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి , బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు తెలియజేశారు. ధర్నా అనంతరం ఆయా జిల్లా కేంద్రాలలో కలెక్టర్లను కలిసి ప్రతి పత్రం సమర్పిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలపై జరుగుతున్న దాడుల వివరాలను అందజేస్తామని పేర్కొన్నారు. హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు కక్కుర్తి పడిన రాష్ట్ర ప్రభుత్వం హిందువుల మనోభావాలు తీవ్రంగా గాయపరుస్తోందని విమర్శించారు. భాగ్యనగరంలో వరుసగా హిందూ దేవాలయాలపై, దేవతా మూర్తులపై దాడులు చేసి ధ్వంసం చేస్తున్న కూడా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి లేదా సంబంధిత దేవాదాయ శాఖ మంత్రి, హోం మంత్రి మరెవరు దేవాలయాలపై దాడుల విషయంలో నోరుమెదకపోవడం హిందూ వ్యతిరేక కార్యకలాపాలలో భాగమేనని బజరంగ్ దళ్ నేతలు తీవ్రంగా దుయ్యబట్టారు.శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలలో రాజకీయాలకు అతీతంగా భారీఎత్తున హాజరుకావాలని హిందువులకు విశ్వహిందూ పరిషత్‌రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి, రాష్ట్ర కన్వీనర్ శివరాములు పిలుపునిచ్చారు.

# పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** అందరి ఆదరభిమానాలు పొందిన కొత్తకోట బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు భీమ ప్రసన్నలక్ష్మి బంగారయ్య మనుమడు శ్రీనిష్ జన్మదిన వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , మాజీ దేవరకద్ర ఎమ్మెల్యే బాల వెంకటేశ్వర్ రెడ్డి.. శ్రీనిష్ జన్మదిన వేడుకకు హాజరై చిరంజీవిని దీవించారు. ముందుగా భీమ ప్రసన్న లక్ష్మి బంగారయ్య దంపతులు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి , మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి శాలువాతో ఘనంగా సత్కరిస్తూ సాధారంగా ఆహ్వానం పలికారు. అనంతరం ప్రసన్న లక్ష్మీ బంగారయ్య కుటుంబ సభ్యులతో కలసి శ్రీనిష్ తో కేక్ కట్ చేస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి , 11వ వార్డు ఇంచార్జ్ నారమాన్ అయ్యన్న , వార్డు కౌన్సిలర్ నాగన్న సాగర్ , మాజీ ఎంపిటిసి బాబు రెడ్డి , మొద్దు బాబు , రాణీ పేట శ్రీనివాసులు యాదవ్, కిరణ్ కుమార్ , తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# బలమైన కార్మిక ఉద్యమంకై ఐఎఫ్టియు విలీనం : ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు



**అమరచింత, మేజర్ న్యూస్:** కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమ నిర్మాణం కై యు సి ఐ లో ఐఎఫ్టియును విలీనం చేస్తున్నట్లు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు తెలిపారు. గురువారం అమరచింతలోని మార్క్స్ భవనంలో ఐఎఫ్టియు విలీన సభ సన్నాహక ఏర్పాట్ల సందర్భంగా గోడపత్రికను వంట ఏజెన్సీల కార్మికుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ ఈనెల 20న హైదరాబాదులో జరుగు టి యు సి ఐ లో ఐఎఫ్టియును విలీనం చేస్తున్నట్లు తెలిపారు. అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎఫ్టియు అనేక ఉద్యమాలను చేసి కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన ఘనత ఉందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం ఉద్యమాల్ని బలోపేతం చేయట కోసం ఐఎఫ్టియును యు సి ఐ లో విలీనం చేసి ఇంకా కార్మిక రంగాల బలోపేతం చేయుటకు కృషి జరుగుచున్నదని ఆయన తెలిపారు. హైదరాబాదులో జరుగు విలీన సభకు అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల వంట ఏజెన్సీల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, వంట ఏజెన్సీ కార్మికులు గోవిందమ్మ, రంగన్న, వెంకటమ్మ, మల్లమ్మ, రాజమ్మ, సంధ్య, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్,పోలీసుల దాడులలో గుట్కా ప్యాకెట్ల పట్టివేత : ఎస్సై రామ్ లాల్



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూర్ టౌన్ లో గుబ్బ నరసింహయ్య శెట్టి అనే వ్యక్తికి చెందిన సప్తగిరి కిరాణం షాప్ లో ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, మద్దూర్ పోలీసులు దాడులు నిర్వహించి గుట్కా ప్యాకెట్లను పట్టుకోవడం జరిగింది. అట్టి గుట్కా ప్యాకెట్ల విలువ 58,725/- రూపాయలు ఉంటుందని కిరాణా షాప్ ఓనర్ గుబ్బ నరసింహయ్య శెట్టి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామ్ లాల్ తెలిపారు. ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లను ఎవరైనా నిల్వ ఉంచిన ప్రజలకు అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రామ్ లాల్ హెచ్చరించారు.

## మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మండల మహిళా సమఖ్య భవనంలో సీతాఫలాల ప్రాసెసింగ్ కేంద్రమును నిన్న గురువారము డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి సందర్శించి,సీతాఫలాల నుండి గుజ్జు తయారీతో ఉపాధి పొందుతున్న మహిళా సమాఖ్య సభ్యులతో మాట్లాడుతూ తయారీ విధానం వారికి వస్తున్న లాభాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం"ఇందిరా మహిళా శక్తి"పథకం ద్వారా శ్రీనిధి రుణాలను మహిళలకు అందిస్తుందని ఈఅవకాశాన్ని నవాబుపేట్ మండలంలోని అన్ని గ్రామాలలో గల మహిళా సోదరీమణులు ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.

## మండల వ్యవసాయ అధికారిగా అనిల్



**లింగాల, మేజర్‌న్యూస్:** మండల వ్యవసాయాధికారిగా జి.అనిల్ బాధ్యతలు స్వీకరించారు. లింగాల ఏఓగా పనిచేస్తున్న నాగార్జునరెడ్డి రెండు నెలల కిందట అలంపూర్ మండలానికి బదిలీ అయ్యారు. కాగా అనిల్ నేరుగా మండల వ్యవసాయ అధికారిగా ఉద్యోగంలో చేరి లింగాల కు నియమితులయ్యారు. ఏవో ఒక బాధ్యతలు స్వీకరించిన అనిల్‌కు వ్యవసాయ శాఖ సిబ్బంది, నాయకులు ఘనంగా సన్మానించారు. రైతులకు అందుబాటులో ఉండి రైతులకు ఆధునిక వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పిస్తూ రైతుల సందేహాలను నివృత్తి చేసి వ్యవసాయంపై మక్కువ పెరిగే విధంగా పనిచేస్తానని అన్నారు.

## మండల వ్యవసాయాధికారి రమేష్



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని కొత్తపల్లి మండల వ్యవసాయాధికారి కే.రమేష్ గురువారం పదవి భాధ్యతలు తీసుకోడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు రైతులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

## జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని డీఏంకు వినతి పత్రం

### - పిడిఎస్‌యు నాయకులు సాయికుమార్



**నారాయణపేట మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలకు ఆర్టీసీ జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ కు పిడీఎస్ యు నాయకులు సాయి , మహేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలలో ఉన్న విద్యార్థులు విద్యను అభ్యసించడం కోసం జిల్లా కేంద్రనికి రావడం కోసం బస్సుల సౌకర్యం లేనందున విద్యార్థులందరూ ఆందోళనలకు గురవుతున్నారు. విద్యాసంస్థలు దసరా పండుగ సందర్భంగా సెలవులు ప్రకటించి పునర్ ప్రారంభమై దాదాపు అయిదు రోజులు కావస్తుంది వెంటనే అన్ని గ్రామాలకు బస్సులను అన్ని గ్రామాలకు నడిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైశాలి ,విష్ణు ,అంజి తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్‌లో డాక్టర్ రిషికేశుకు సంతాపం తెలిపిన వైద్య సిబ్బంది



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రం పరిధిలో వేముల సబ్ సెంటర్‌లో పనిచేసే డాక్టర్ యం.యల్.హెచ్.పి డాక్టర్ రిషికేశు (38)ఇటీవల మరణించడం జరిగింది. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మిడ్జిల్ లో డాక్టర్ శివకాంత్ ఆద్వర్యంలో డాక్టర్ రిషికేశు చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిషికేశు చేసిన వైద్య సేవలను కొనియాడారు. కానీ చిన్న వయస్సు లో మరణించడం చాలా బాధను కల్గిస్తుంది అన్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రములో ప్రసాద్, సునంద, సంపత్ కుమార్, దేవయ్య, జంగయ్య, శశాంక్, శ్రావణి,ఏ. యన్.యం, ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు.

## పేదింటి విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలి

### - వ్యవసాయ అధికారినీగా ఎంపికైన మాధురిని సన్మానించిన రాచాల యుగేందర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పేదింటి విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. మండల వ్యవసాయ అధికారిణిగా ఉద్యోగం సాధించిన మండ్ల మాధురిని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గురువారం ఘనంగా సన్మానించారు వనపర్తి జిల్లా కొత్తకోట మండలం వడ్డెవాట గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ మండ్ల తిరుపతయ్య, సరిత దంపతుల కుమార్తె మాధురి ఇటీవలే మండల వ్యవసాయ అధికారిణిగా ఉద్యోగం సాధించి వ్యవసాయ శాఖ వనపర్తి జిల్లా కార్యాలయంలో ఏవో (టెక్నికల్)గా ఉద్యోగ భాద్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆమెను గ్రామంలోని వారి నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు అనంతరం రాచాల మాట్లాడుతూ అతి చిన్న వయసులో గెజిటెడ్ ర్యాంకు ఉద్యోగం సాధించి జన్మనిచ్చిన తల్లి తండ్రులకు మరియు జన్మించిన గ్రామానికి పేరు ప్రతిష్టలు తెచ్చినటువంటి మాధురిని చూసి యువత స్పూర్తి పొందాలన్నారు ఉద్యోగ నిర్వహణలో రైతులకు నిస్వార్థంగా సేవలందించి, వారి అభివృద్ధికై కృషి చేయాలని ఆమెకు సూచించారు 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగులని నిరాశపరిచారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే ఎన్నో నోటిఫికేషన్లు వేల మంది నిరుద్యోగులకు న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కిందని, నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మాధురి తల్లి సరిత, నాయకులు గుంటిపల్లి బాలరాం,లక్ష్మణ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన సదస్సు



**మదనాపురం మేజర్ న్యూస్ :** హెచ్ఐవి వైరస్ అంటు రోగం కాదని అంటించుకునే రోగం అని కళాజాత బృందం సభ్యులు అన్నారు. మదనపురం మండలం దుప్పల్లి,కొత్తకోట మండల కేంద్రంలో గురువారం నాడు ఎన్ఏసీఓ సౌజన్యంతో తెలంగాణ ఎయిడ్స్ సొసైటీ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో కళాకారులు సర్ణ మాధురి, జానపద కల్చరల్ బృందం టంకర శ్రీనివాస్ అధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి ఉన్న వ్యక్తి నుండి నాలుగు మార్గాల ద్వారా వైరస్ వ్యాప్తి చెందుతుందన్నారు. అసురక్షితమైన లైంగిక సంబంధం, కలుషిత రక్త మార్పిడి, సిరంజీలు,పచ్చబొట్లు,తల్లికి హెచ్ఐవి ఉంటే బిడ్డకు వచ్చే అవకాశం ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. ముఖ్యంగా అసురక్షితమైన లైంగిక సంబంధంతో తొంబై శాతం వచ్చే ప్రమాదం ఉందని గుర్తు చేశారు.తప్పని పరిస్థితుల్లో సంభోగం చేసేటప్పుడు బద్రతగా కండోమ్ వాడాలని సూచించారు.బృందం సభ్యులు ఆటలు,పాటలు ద్వారా వివరించారు.కార్యక్రమంలో ఎన్జీఓ పిఎం ఉదయ్ కుమార్,ఓఆర్డబ్ల్యు కళావతి,సుప్రియ, కళాజాత బృందం సభ్యులు చెన్నయ్య,వెంకటేష్,జాన్సి,యాదయ్య తదితరులు ఉన్నారు.

## సోషల్ మీడియాలో రాజీనామా చేయడం విడ్డూరం

### : యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్



**కల్వకుర మేజర్ న్యూస్ :** కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోట్ల సాయిబాబు విదేశాల్లో ఉంటూ సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశాడని బిఆర్ఎస్ వార్తాపత్రిక రాయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం అనిల్ గౌడ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ లో మూడేళ్ల క్రితం కమిటీలో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఏనాడు పార్టీ కార్యక్రమంలో పాల్గొనని కోట్ల సాయిబాబా పార్టీలో ఉన్నాడనే విషయం నియోజకవర్గంలోని పార్టీ నాయకులకు తెలియదన్నారు, ఆస్ట్రేలియాలో ఉండే కోట్ల సాయిబాబా సోషల్ మీడియాలలో పార్టీకి రాజీనామా చేస్తున్నానని పెట్టడం దానిని కొన్ని వార్తాపత్రికలు రాయడం నిజంగా హాస్యాస్పదంగా ఉందని అనిల్ గౌడ్ దుయ్యబట్టారు, యువజన కాంగ్రెస్‌లో నియోజకవర్గంలో ఎంతోమంది కార్యకర్తలు ఆనాడు ప్రతిపక్షంలో ఉంటూ అనేక పోరాట కార్యక్రమాలు చేస్తూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించమన్నారు చురుకైన ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త విలువ పార్టీకి తెలుసని అలాంటి వారిని పార్టీ ఎప్పుడూ వదులుకోదని, ఇలాంటి వారిని పట్టించుకోదన్నారు, కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన 9 నెలలోనే ప్రజా రంజకపాలన నడుస్తుందన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ ముందు వరసలో ఉంటుందన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న గడ్డల విజయ్ కుమార్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్ర పరిధి లో వాడియాల గ్రామానికి చెందిన బొర్ర కృష్ణయ్య ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మృతుని కుటుంబానికి అండగా ఉంటూ వారికి ఆర్థిక చేయూత నిస్తున్న గడ్డల విజయ్ కుమార్ సేవలను వాడ్యాల గ్రామస్థులు కొనియాడుతున్నారు. గత కొన్ని సంవత్సరలుగా గ్రామంలో ఎవరు చనిపోయిన కులమతల అతీతంగా విషయం తెలుసుకున్న వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డల విజయ్ కుమార్ గొప్ప మనస్సు చాటుకొని ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు దయ,కరుణ, మంచి హృదయం కల్గినవాడు విజయ్ అని అంటున్నారు. గ్రామ నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి,మరణిచినవారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇస్తున్నారు. పేద కుటుంబాలకు అండగా ఉండాలని ఉద్దేశ్యంతో మృతుని కుటుంబ సభ్యులకు రూ.5,000/- ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదారం మల్లయ్య, వడ్ల జనార్దన్ చారి,%వీణ% సమద్, నసీర్, రసీదుద్దీన్, బొర్ర బాలరాజ్, బొర్ర బీమయ్య, చిప్ప రవి, బొర్ర రవి,రామస్వామి,తండ్రికంటి జంగయ్య,మాదారం బస్వ రాజ్,మంగలి రమేష్,మంగలి మహేష్, బొర్ర లక్ష్మణ్, బొర్ర శివ, చాకలి రమేశ్,కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అన్నదమ్ములను సత్కరించిన బిఆర్ఎస్ నాయకులు



**కొత్తకోట మేజర్ న్యూస్:** మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 8వ వార్డులో న్న వెంకట్ నారాయణ జయమ్మ దంపతుల కుమారులైన ప్రణీత్ వినీత్ లు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల టిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అన్నదమ్ములు ఇద్దరిని శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రణీత్ ఆర్ అండ్ బి ఏఈఈ, అగ్రికల్చర్ ఏవో గా వినీత్ ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులతోపాటు వారి కుమారులను అభినందిస్తూ శాలువాతో సత్కరించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ ,2వ వార్డు కౌన్సిలర్ రాములు యాదవ్,6వ వార్డు కౌన్సిలర్ చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యుడు వసిన్ ఖాన్,మాజీ డైరెక్టర్ భాగ్యలక్ష్మి కృష్ణయ్య గౌడ్,నాయకులు శ్రీనివాస్ జి,వినోద్ సాగర్,లాలు బై, తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చారంటే మాట తప్పని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండలంలో ఎన్నికల వేల పలు తాండలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి. సింగం దొడ్డి నుంచి లక్యాతాండా మీదుగా నాయకుని తాండా వరకు 3కి. మీ బిటి రోడ్డుకు 2.45 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే.గత సంవత్సరం ప్రజాహిత పాదయాత్ర చేసిన సమయంలో మిడ్జిల్ మండలంలోని సింగం దొడ్డి లక్యా నాయక్ తాండ రోడ్డు అత్యంత దారుణంగా ఉండడంతో పాదయాత్ర కూడా చేయలేక ఇబ్బంది పడ్డానని, ఆ తరుణంలోనే తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఎమ్మెల్యే గా వచ్చి ఇచ్చిన మాట ప్రకారంగానే సింగం దొడ్డి నుంచి లాక్య తాండా మీదుగా నాయకునితండా వరకు రోడ్డు మంజూరు చేయించారు.అని లక్యాతాండా, నాయకుని తాండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**మక్తల్ మేజర్ న్యూస్ :** రామాయణ గ్రంథం ద్వారా మానవ జీవన విధానం, మనుషుల మధ్య అనుబంధాలను తెలియజేయడమే కాకుండా లోక కళ్యాణం దేశం కోసం పాటుపడాలని తెలియజేసిన గొప్ప వ్యక్తి వాల్మీకిమహర్షి అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. వాల్మీకి జయంతి వేడుకలను బుధవారం మక్తల్ పట్టణంలో వాల్మీకి బోయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో వాల్మీకి మహర్షి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సంస్కృతంలో తొలి గ్రంథంగా రామాయణ మహా గ్రంథాన్ని రచించి ఆదికవిగా పేరు పొందాలని అన్నారు. రామాయణ గ్రంథం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొండయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపీపీ గడ్డంపల్లి హనుమంతు మాజీ జెడ్పిటిసి జి లక్ష్మారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ కాంగ్రెస్ నాయకులు జి .గోపాల్ రెడ్డి ,కట్ట సురేష్ కుమార్, కావాలి తాయప్ప, ఆనంద్ గౌడ్ ,బిజెపి నాయకులు దేవరింటి నర్సింహారెడ్డి, కర్ని స్వామి, జి.బలరాం రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, చిన్న హన్మంతు,వాల్మీకి బోయ సంక్షేమ సంఘం నాయకులు బోయ రవికుమార్,బి .ఆంజనేయులు సూర్య ,బి.శ్రీనివాసులు, చిన్న వెంకటేష్,బోయ వెంకటేష్, చిన్న కొండయ్య,బోయ నర్సింహా,బి.కుర్మయ్య ,కత్తెపల్లి రాములు,బి.రామకృష్ణ,చిన్న నర్సిములు ,పెద్దబోయ హన్మంతు, సాయిబాబా,రాజు తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి ఎస్పి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, అర్ఎస్ఐ శివశంకర్, డిపిఓ సూపర్డెంట్ శంకర్ లాల్, ఆర్మ్డు రిజర్వు పోలీసులు, డిపిఒ, డిసిఆర్బి, ఎస్బి, ఐటీ కోర్ స్టాఫ్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ మేజర్ న్యూస్ :** రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో మందుకు సాగాలని మాజీ సర్పంచ్ కే. దేవేంద్రప్ప అన్నారు. గురువారం వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని మండలంలోని మురహారిదొడ్డిలో మాజీ సర్పంచ్ అధ్వర్యంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, ప్రతాప్, బి. శ్రీను, సురేందర్, జనార్ధన్, కల్వాల్ శ్రీను, మారెప్ప, మునెప్ప, ఈరప్ప, జిందాప్ప, కల్వాల్ అంపయ్య, సూరి, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రామాయణ గ్రంథకర్త, ఆదికవి, మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని ప్రజావాణి గదిలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఖలీల్, డిపిఆర్ఓ ఎంఏ రషీద్, వసతి గృహాల వార్డెన్లు రేణుక, మసూద్, మంజుల, కలెక్టరేట్ అధికారులు ఉద్యోగులు, పట్టణ వాల్మీకి సంఘం నాయకులు బోయ లక్ష్మణ్, కండక్టర్ వెంకట రాములు, బోయ రమేష్, సైకిల్ రాములు, బోయ శరణప్ప, బోయ శేఖర్, డ్రైవర్ ఆంజనేయులు, రవికుమార్, దడవాయి ఆనంద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**ఐజ మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గ ఐజ పట్టణంలోని వాల్మీకులతో కలిసి వాల్మీకి జయంతి ఉత్సవాల్లో పాల్గొని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసిన ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఎ. సంపత్ కుమార్, ఈ కార్యక్రమంలో అల్లంపూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ కాంగ్రెస్ నాయకులు ,వాల్మీకి పెద్దలు,మరియు అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి తదితరులు ఉన్నారు.

**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం అజ్జకోల్ గ్రామం లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి గ్రామ పెద్దలు, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మదనపూర్ మండల బిజెపి అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బ్రహ్మమ్మ, సత్యం, రాజిరెడ్డి, సాయిబాబా, రాములు గౌడ్, కావలి దశరథ, తోకల రవి, బి రాజు, దేవేందర్, బిసి పొలిటికల్ జేఏసీమదనాపురం మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, బిఆర్ఎస్ నాయకులు, కురువ మల్లేష్, బోయిని శ్రీనివాసులు, శాంతమూర్తి, ఎద్దుల లక్ష్మన్న, సిపిఎం పార్టీ మండల నాయకులు, బి, విష్ణు, వెంకట్ రాములు, చెన్నయ్య గారు మరియు వాల్మీకి పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.














**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో వాల్మీకి జయంతి సందర్భంగా హాజరైన ధరూరు మండల వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి జయంతి సందర్భంగా సందెరాల పోటీలను వైసిపి సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిట్టెం వెంకట్రామి రెడ్డి, నర్సింహులు గౌడ్, పురుషోత్తం రెడ్డి , అంపన్న, రంగ రెడ్డి, గంజాన రాముడు, బుడ్డలక్ష్మన్న, తిప్పన్న, గోవిందు. సేరు నర్సింహులు, మాజి సర్పంచ్ దౌలన్న, మాజి సర్పంచ్ తిమ్మప్ప, బంగారప్ప, నర్సన్న, నడేన్న, సందుల నాగన్న, కురుమన్న, సాయన్న, బతుకన్న, గుద ఈరన్న,బుడ్డ నరసింహులు, ముక్కరి నరసింహులు, పెద్ద నరసింహులు, బుడ్డ దౌలన్న, సురేష్, దౌలన్న, వాల్మీకి నాయకులు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగరావు, జిల్లా బి.సి సంక్షేమ అధికారి రమేష్ బాబు, వాల్మీకి సంఘం నాయకులు గట్టు తిమ్మప్ప, ఆంజనేయులు, కౌన్సిలర్ మురళి, రాజు, మధుసూదన్ బాబు వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి ఇటిక్యాల మండలాలలో గురువారం ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండలాల ఎమ్మార్వోలు పదవ బెటాలియన్ కమాండెంట్ వాల్మీకి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి బండ్ల చంద్రశేఖర్ రెడ్డి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, రామిరెడ్డి, బి, వెంకటేష్ నాయుడు, సవరన్న,మండల వాల్మీకి సంఘం నాయకులు మరియు గ్రామ పెద్దలు,యూత్ పాల్గొన్నారు.

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్మీకి జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగడ్ల రంజిత్ కుమార్ పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, గద్వాల మండల నాయకులు శ్రీనివాస్ యాదవ్, మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్, ఉపాధ్యక్షులు అడివి ఆంజనేయులు, కార్యదర్శి రాము, సుదర్శన్,విజయ్,సీఎం రాము సామియేల్, అమరేష్, తదితరులు పాల్గొన్నారు.

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గుడ్డెం దొడ్డి, ధ్యాగదొడ్డి గ్రామంలో రామాయణ సృష్టికర్త శ్రీశ్రీశ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా సంఘం ఆహ్వానం మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పాల్గొని వాల్మీకి మహర్షి నీ దర్శించుకున్నారు. అనంతరం సరితమ్మ ను వాల్మీకి మహర్షి సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లత్తిపురం వెంకట్రామిరెడ్డి, చింతరేవుల సురేష్, కుర్వ శ్రీనివాసులు, గుడ్డెందొడ్డి నర్సింహులు, అల్వాల రాజశేఖరరెడ్డి, పెదొడ్డి రామకృష్ణ,జగదీష్, దడవాయి నర్సింహులు, పల్లన్న,సురేందర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** శ్రీ సీతారాముల జీవితాన్ని రామాయణ కావ్యంతో ప్రపంచ మానవాళికి అందించిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను గురువారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వాల్మీకి జయంతి ఉత్సవాలను బోయ కులస్తులు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి మహర్షి దేవాలయంలో శ్రీ వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కృష్ణా నది నుంచి తెచ్చిన పవిత్ర జలాలను గ్రామ సమీపంలోకి రాగానే మంగళ వాయిద్యాలు, మహిళల మంగళహారతులతో ఘన స్వాగతం పలుకుతూ అక్కడి నుంచి పవిత్ర జలాల శోభాయాత్ర పురవీధుల గుండా కొనసాగింది. అక్కడ వేద పండితులు శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి పవిత్ర జలాలతో జలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజల తోపాటు. భక్తులకు అన్నదానం చేశారు. రాత్రికి అఖండ భజనలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను వాల్మీకి బోయ కులస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానాలు ఏర్పాటు చేశారు.

**కొత్తకోట మేజర్‌న్యూస్:** మహర్షి ఆదికవి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పడమటి ఆంజనేయ స్వామికి ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగిరి పీఠం శివానంద స్వామి మాట్లాడుతూ బోయవాడిగా జన్మించి ఆదికవిగా అవతరించిన మహర్షి వాల్మీకి అందరికీ ఆదర్శమని, ఆదికావ్యం రామాయణం యావత్ ప్రపంచానికి ఆదర్శమని ప్రతి ఒక్కరు మహర్షి వాల్మీకి అడుగుజాడల్లో నడవాలని తెలియజేయడం తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతిని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

**రాజాపూర్ :** వాల్మీకి బ్రహ్మ అంశలో జన్మించాడని.. నారదమహర్షి బోధనతో తపస్సుచేసుకునేందుకు ఉపక్రమించాడని... ఏళ్ల తరబడి రామనామం జపిస్తూ తపస్సులో ఉండిపోవడంతో చుట్టూ పుట్టలు పెరిగిపోయి పుట్టలను వల్మీకం అంటారని పలువురు రాజాపూర్ మండల నాయకులు పేర్కొన్నారు. గురువారం ఆయన జయంతిని పురస్కరించుకొని రాజాపూర్ వాల్మీకి భవన్లో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో వాల్మీకి మహర్షి చేసిన పలు సేవలను గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వాల్మీకులు, రాజాపూర్ మండలానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ అధికారిణి ఇందిర, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నకల్ కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి ఎర్ర నరసింహ,కోశాది కారి లో కె.సంతోష్ కుమార్,సభ్యులు యాదయ్య,రమేష్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జోగులాంబ గద్వాల ఏడవజోన్ డిఐజి ఎల్ హెచ్ చౌహాన్ ఘనంగా నివాళులర్పించారు. వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని, సామాన్య వ్యక్తిగా పుట్టి అద్భుతమైన రామాయణ గ్రంధాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ పి.డి ఎస్ పి లు జానకి,సురేష్ కుమార్, శ్రీనివాసులు సుదర్శన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలం పరిధిలోని కల్వాల్ గ్రామంలో రామాయణ మార్గదర్శకుడు ప్రపంచానికి రామ నామాన్ని,అందించిన ఆది కవి మహర్షి వాల్మీకి జయంతి జరుపుకున్నారు. కల్వాల్ గ్రామంలో ఆంజనేయ స్వామి టెంపుల్ నుండి డీజే శబ్దనులచే పురవీధుల గుండా తిరిగి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర పూజా కార్యక్రమం చేసి వాల్మీకి జయంతి ఘనంగా జరుపుకున్నారు. కల్వాల్ గ్రామ వాల్మీకి కమిటీ సభ్యులు ఇట్టి కార్యక్రమానికి నర్వ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎం వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వి జగదీశ్వర్ రెడ్డి మనోహర్ రెడ్డి మాజీ ఎంపిటిసి విజయ్ కల్వల గ్రామ ప్రజలందరూ పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. అదేవిధంగా నర్వ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.





















**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో వాల్మీకి జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రామాయణాన్ని మహాకావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నతులు మహర్షి వాల్మీకి అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారిక సాంస్కృతిక కార్యక్రమంగా నిర్వహిస్తుందని తెలిపారు. త్వరలోనే వంగూరు నుండి ఉల్లంపల్లి మీదుగా పోల్మంపల్లి బీటీ రోడ్డు వరకు రోడ్డు మరమ్మతులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు శేఖర్ చంద్రమౌళి బక్కయ్య పర్వతాలు సలేశ్వరం రమేష్ వెంకటస్వామి రాము నాయకులు పాండురంగారెడ్డి రాజశేఖర్ రెడ్డి లాలు యాదవ్ రమేష్ గౌడ్ పులిజాల కృష్ణారెడ్డి వేమారెడ్డి బొజ్జకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలం వెంకటాపూర్, తాటిపాముల, నాగరాల వివిధ గ్రామాలలో వాల్మీకుల ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వాల్మీకి సోదరులు కుల బంధువులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు , కాంగ్రెస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు ,వెంకటయ్య నాయుడు, బాలస్వామి నాయుడు , సత్యనారాయణ నాయుడు మెంటపల్లిమురళి నాయుడు, బాలకృష్ణ నాయుడు, ఎల్ల స్వామి నాయుడు, నాయుడు ,ప్రవీణ్ కుమార్ నాయుడు, నరేష్ కుమార్ నాయుడు, చింటూ నాయుడు ,ధర్మన్న ,భగవంతు నాయుడు, రాముడు, లక్ష్మయ్య, మహేష్ ,రాముడు నాయుడు ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోట మేజర్ న్యూస్ :** ఇతిహాసాలలో ఒకటైన రామాయణాన్ని రచించిన ప్రభావవంతమైన హిందూ పండితుడు వాల్మీకి మహర్షి అని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తకోట మండల పరిధిలోని పాముపురం గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవ వేడుకలు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే జిఎంఆర్ వాల్మీకి మహర్షి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణ జరిగిన కాలంలో వాల్మీకి వనవాస సమయంలో శ్రీరాముడితో సంభాషించాడని తరువాత సీతదేవికి తన ఆశ్రమంలో ఆ శ్ర య ం కల్పించినట్లు. రామాయణం యొక్క ఉత్తరకాండ ప్రకారం వాల్మీకి మహర్షి శ్రీరాముని కవల కుమారులు లవ్ , కుష్‌లకు గురువు అయి.. శ్రీరాముని యొక్క గొప్ప భక్తుడిగా రూపాంతరం చెందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ , మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి , గొల్ల బాబన్న , కరుణాకర్ రెడ్డి , మోహన్ రెడ్డి మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**లింగాల, మేజర్ న్యూస్:** రామాయణం గ్రంథం ద్వారా మానవ జీవన విధానం, ఆదర్శవంతమైన జీవితం, మనుషుల మధ్య అనుబంధాలను తెలియజేయడమే కాకుండా లోక కళ్యాణం కోసం,దేశం కోసం పాటుపడాలని తెలియజేసిన మహనీయుడు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శప్రాయమని, అనుసరణీయం వాల్మీకి సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం వాల్మీకి జయంతి వేడుకలను లింగాలలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో లింగాల ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి సంస్కృతంలో పేరెన్నిక గల కవి అని రామాయణాన్ని రాసి సంస్కృతంలో ఆదికవిగా గుర్తింపు పొందిన మహనీయుడని అన్నారు. అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న వాల్మీకి బోయలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు కృష్ణ, మన్యం, శ్రీశైలం ,మల్లేష్, కాసిం, రాములు, శేషయ్య, గణపతి, స్వామి ,రవీందర్, బక్కన్న, లక్ష్మణ్ , శంకర్, శ్రీను ,నరేష్, లక్ష్మయ్య, వెంకటస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

